జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం | 08 | జూలై | 2025 | పేజీలు: 11

## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి
### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

2





## అర్హులైన ప్రతీ ఒక్క నిరుపేదకు సీఎం సహాయ నిధి అందజేస్తూ
# ఆదుకుంటున్నాం
ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

**ఎంఎల్ఏ కార్యాలయంలో లబ్ధిదారులకు రూ.31,99,500/- విలువైన 83 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..**

కుత్బుల్లాపూర్ జులై 7(ప్రజా జ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ నాయకత్వంలో ఇవాళ చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మొత్తం 83 మంది లబ్ధిదారులకు రూ.31,99,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు ..మిగతా 2లో



## ప్రకృతిని మనం కాపాడితే మనల్ని ప్రకృతి
# కాపాడుతుంది
## ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలి

**వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 33% రిజర్వేషన్ అమలుచేసి మహిళలకు 60 ఎమ్మెల్యే సీట్లు కేటాయిస్తాం**

**మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**రాజేంద్రనగర్‌లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో మొక్కలు నాటిన సీఎం రేవంత్ రెడ్డి**

రాజేంద్రనగర్, జూలై 07 (ప్రజా జ్యోతి) వనమే మనం, మనమే వనం అని పెద్దలు చెప్పారని, ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మంత్రి కొండ సురేఖ, ప్రభుత్వ చీప్ విప్ పట్నం మహేందర్రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి యూనివర్సిటీ ప్రాంగణంలో రుద్రాక్ష మొక్కను నాటి వనమహోత్సవం-2025 ను ప్రారంభించారు.

అనంతరం యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ వనమే మనం, మనమే వనం అని పెద్దలు చెప్పారని,ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, లక్ష్యాన్ని పూర్తి చేయుటకు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, అందరు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములై ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని ..మిగతా 2లో





## ఒక్క ఏడాదిలోనే 21వేల కోట్ల
# రుణ మాఫీ చేసిన ఘనత మాది
**రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి..**
**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**డీసీసీబీ బ్యాంక్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి: డీసీసీబీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి**

6





## కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల
# అభివృద్ధికి పెద్దపీట
ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**2 కోట్ల నిధులతో పాలమాకుల గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్, జూలై 07 (ప్రజా జ్యోతి) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ..మిగతా 2లో






## ఫార్మా ప్లాట్ల కేటాయింపులో
# మోసపూరిత ఒప్పందాలు

**ఆర్డీవో అనంతరెడ్డికి వినతి అందజేసిన రైతులు**

**ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతి**

**రైతుల సంతకాలతో ఒప్పంద పత్రాల సేకరణ**

**భూ వివరాలు ఏవి లేకుండా ఒప్పంద పత్రాలు**

**అన్ని వివరాలతో ఒప్పంద పత్రాలు సవరించాలి**

యాచారం, జులై 07 (ప్రజాజ్యోతి): ఫార్మాసిటీ భూసేకరణలో భూములు కోల్పోయిన భూ నిర్వాసిత రైతులకు కేటాయించి ఇవ్వనున్న ఫ్లాట్ల విషయంలో అధికారులు వివాదాస్పదమైన ఒప్పంద పత్రాల ద్వారా రైతులతో సంతకాలు చేయించుకొని మోసపూరిత విధానాలకు పాల్పడుతున్నట్లు ఫార్మసిటీ ..మిగతా 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట



**మొదటి పేజీ తరువాయి...**

అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలో 2 కోట్ల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడి భవన నిర్మాణానికి, సిసి రోడ్ల నిర్మాణాలకు సోమవారం శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్ తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్నాను అన్నారు. గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే నిజమైన అభివృద్ధి కలిగినట్లు అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీ రోడ్లు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శంషాబాద్ మండలం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రజలకు ఎంత సేవ చేసిన తక్కువే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి ఇంక నియోజకవర్గంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను అన్నింటిని అంచలంచలుగా పూర్తి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎంపీడీవో మున్ని, తహసిల్దార్ రవీందర్ దత్,పిఎసిఎస్ చైర్మెన్ శ్రవణ్ కుమార్ గౌడ్, నాయకులు గుడాల కృష్ణ గౌడ్, రవి నాయక్, ప్రవీణ్ గౌడ్, చంద్రారెడ్డి, కోటేశ్వర్ గౌడ్, ప్రభాకర్ యాదవ్, మురళి గౌడ్, నీరటి రాజు, ఉమ్లా నాయక్, శ్రీకాంత్ గౌడ్, సతీష్ యాదవ్, రమేష్ యాదవ్, ఆనంద్, మహేందర్ ముదిరాజ్, రాజు నాయక్, దేవా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా ప్లాట్ల కేటాయింపులో మోసపూరిత ఒప్పందాలు



**మొదటి పేజీ తరువాయి...**

పోరాట వ్యతిరేక కమిటీ స్పష్టం చేసింది. ఫార్మా భూములకి ఇచ్చే ప్లాట్ల కోసమై రైతుల వద్ద నుంచి తీసుకుంటున్న ఒప్పంద పత్రాలపై అభ్యంతరాలు ఉన్నాయంటూ ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు సోమవారం ఆర్డిఓ అనంతరెడ్డిని కలిసి వినతి అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడారు. భవిష్యత్తులో భూముల విషయంలో వివాదాలకు తావిచ్చేలా ఒప్పంద పత్రాలు ఉన్నాయని అన్నారు. ఒప్పంద పత్రాల్లో రైతుల వద్ద నుంచి తీసుకుంటున్న భూములు.. పట్టా భూముల/అసైన్మెంట్ భూముల వివరాలు ఏవీ లేకపోగా పై పెచ్చు సర్వే నెంబర్, విస్తీర్ణం, అంశాలు కూడా ఏవీ లేకుండా ఒప్పంద పత్రాలు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. ఇప్పటికీ పట్టా భూములు ఇవ్వని రైతులు గతంలో అసైన్మెంట్ భూములు ఇచ్చారనీ రైతులు కోర్టులో కేసు వేసి స్టే ఆర్డర్ తెచ్చుకున్నారని గుర్తు చేశారు. భూములు కోర్టు స్టే ఆర్డర్లో ఉన్న రైతులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేయడం ద్వారా భవిష్యత్తులో అధికారులు సంతకాలు చేసిన ఒప్పంద పత్రాలను చూపించి రైతులను మోసం చేసే ప్రమాదం ఉందని మండిపడ్డారు. పట్టా భూములు ఇవ్వని రైతుల ద్వారా అధికారులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేయించుకోవద్దని రైతులు కూడా చేయవద్దని తెలిపారు. కోర్టు స్టే లో ఉన్న భూములకు కూడా ప్లాట్లు కేటాయించేలా జాబితా సిద్ధం చేశారని ఇది ముమ్మాటికి కోర్టు దిక్కరణే అవుతుందన్నారు. ప్లాట్ల కేటాయింపు జాబితాలో భూములు ఇవ్వని సర్వే నెంబర్లు, రైతుల పేర్లు తొలగించాలని ఒప్పంద పత్రాలను భూ వివరాలతో పూర్తిగా సవరించాలని డిమాండ్ చేశారు.

# ప్రకృతిని మనం కాపాడితే మనల్ని ప్రకృతి కాపాడుతుంది

**మొదటి పేజీ తరువాయి...**

దేశ ప్రధాని పిలుపునిచ్చారని, ప్రధాని పిలుపును సాదరంగా ఆహ్వానిస్తూ ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో రెండు మొక్కలు నాటలని పిలుపునిచ్చారు. అమ్మలు కూడా పిల్లల పేరుతో మొక్కను నాటాలని, ప్రతీ ఇంట్లో కనీసం రెండు మొక్కలు నాటాలని, మీ పిల్లల్లాగే నాటిన మొక్కలను సంరక్షిస్తే తెలంగాణ రాష్ట్రమంతా పచ్చదనంతో నిండిపోతుందని అన్నారు.



మహిళలను ప్రోత్సహిస్తూ మా ప్రభుత్వం ముందుకు వెళుతోందని, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను ఆడబిడ్డలకు అప్పగించామని, ఆర్టీసీలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాకుండ, ఆర్టీసీకి వెయ్యి బస్సులను అద్దెకు ఇచ్చేలా ప్రోత్సహించి వారిని బస్సులకు యజమానులను చేశామని తెలిపారు.

హైటెక్ సిటీలో విప్రో, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఉండేచోట మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ చేసుకునే సదుపాయం కల్పించామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, పట్టణ ప్రాంతాల్లో మహిళలు కూడాను మహిళా సంఘాల్లో చేరేలా కృషి చేయాలన్నారు. ఈ ఏడాది మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్లు రుణాలు అందించామని తెలిపారు. అన్ని రంగాల్లో ఆడబిడ్డలను ముందు భాగాన నిలపాలని ప్రయత్నిస్తున్నామని, ఇందిరమ్మ రాజ్యంలో ఆడ బిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహిళా రిజర్వేషన్ రాబోతోందని, వచ్చే ఎన్నికల్లో మహిళలకు 60 ఎమెల్యే సీట్లు ఇచ్చేబాధ్యత నేను తీసుకుంటానాని ముఖ్యమంత్రి తెలిపారు.

అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ వృక్షో రక్షిత రక్షితః చెట్లను పెంచడం ద్వారా మనల్ని మనం రక్షించుకోవడం జరుగుతుందని, జీవవైవిధ్యన్ని కాపాడుకోగలుగుతామని అన్నారు. చెట్లను పెంచడం ద్వారా వర్షాలు సకాలంలో కూరుస్తాయని, వంద శాతం మొక్కలు నాటేందుకు కృషి చేయాలని, భౌగోళిక పరిస్థితి మెరుగుపడే విధంగా రాష్ట్రమంతా విరివిగా వనాలు పెంచాలని, అందుకు అందరూ భాగస్వాములు కావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్, కమిషనర్ కర్ణన్, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఉన్నతాధికారులు. తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన ప్రతీ ఒక్క నిరుపేదకు సీఎం సహాయ నిధి

## అందజేస్తూ ఆదుకుంటున్నాం

**మొదటి పేజీ తరువాయి...**

చెక్కులు అందజేయడం జరిగింది:

125 డివిజన్ %-% లబ్ధిదారులు: 7, నిధులు: ₹2,56,000

పాల్గొన్నవారు – పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, చిన్నా చౌదరి, శివ నాయక్, ప్రసాద్, మహేష్, మహిళా నాయకురాలు వినోదా....

126 డివిజన్ %-% లబ్ధిదారులు: 7, నిధులు: ₹3,47,000

పాల్గొన్నవారు – కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు మెట్ల శ్రీను....

127 డివిజన్ %-% లబ్ధిదారులు: 5, నిధులు: ₹76,500

పాల్గొన్నవారు – కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు సుధాకర్, ఓంకార్ రెడ్డి, క్రాంతి యాదవ్, కార్తీక్ గౌడ్, సతీష్ గట్టోజీ, తేజా యాదవ్....

128 డివిజన్ %-% లబ్ధిదారులు: 4, నిధులు: ₹1,14,500

పాల్గొన్నవారు – సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీక్, ఆకుల ప్రభాకర్ గుప్త, కెపి.వెంకటేష్, బండారు వరప్రసాద్..129 డివిజన్ %-% లబ్ధిదారులు: 8, నిధులు: ₹3,09,000

పాల్గొన్నవారు – కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, హెచ్ఏఎల్ బషీర్....130 డివిజన్ %-% లబ్ధిదారులు: 9, నిధులు: ₹3,39,000

పాల్గొన్నవారు – మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నాయకులు రాజ్ కుమార్, దుర్గా రావు, శేషా చారి, నూక రాజు, వెంకట్ రెడ్డి...131 డివిజన్ %-% లబ్ధిదారులు: 8, నిధులు: ₹4,18,500



పాల్గొన్నవారు – మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్, నార్లకంటి బాలయ్య, బొంబాయి శ్రీను....

132 డివిజన్ %-% లబ్ధిదారులు: 13, నిధులు: ₹4,96,000

పాల్గొన్నవారు – కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, సంపత్ గౌడ్, యేసు, ఎల్లా గౌడ్, ఆటో బలరాం, అరుణా రెడ్డి, విజయ్ హరీష్...

నిజాంపేట కార్పొరేషన్– లబ్ధిదారులు : 4, నిధులు: ₹1,82,000

పాల్గొన్నారు – మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు రవి కిరణ్, గాజుల సుజాత...

దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీ, ఇతరులకు చెందిన లబ్ధిదారులు: 18 మంది, నిధులు: ₹6,61,000

పాల్గొన్నారు – మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్...

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రతి ఒక్క లబ్ధిదారునికి సమయానికి ఆర్థిక సాయం అందేలా చూస్తున్నాం. ఆరోగ్య సమస్యల సమయంలో ప్రభుత్వం తరపున ఈ సాయం ఎంతో అవసరమవుతుంది" అని వారు తెలిపారు.

## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 07(ప్రజా జ్యోతి):** ప్రజా ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 105 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ భూ సమస్య లు, పెన్షన్ లకు సంబంధించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. సి ఎం ఓ ప్రజావాణి కి జిల్లా పై వచ్చిన ప్రజా ఫిర్యాదు లను చెక్ చేసి దరఖాస్తు ఎ ప్రాసెస్ లో ఉందో చెక్ చేసి ఆన్లైన్ అప్డేట్ చేయాలనీ ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల కేంద్రంలో మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు



**చౌడాపూర్ మండల (ప్రజా జ్యోతి) జులై 07**

వికారాబాద్ జిల్లా చౌడవరం మండల కేంద్రంలోని సామాజిక ఉద్యమాల పితామహుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 60 వ జన్మదిన సందర్భంగా మరియు ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో ఎంఆర్పిఎస్ మండల సంఘం ఆధ్వర్యంలో 31 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేసి మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుతూ కేక్ కట్ చేసిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొగుళ్ళపల్లి మొగులయ్య,మరియు పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మదిపాల్ వెంకట్,మండల అంబేద్కర్ యువజన సంఘాల మండల అధ్యక్షుడు పరిగి అశోక్,మందిపాల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మొగులయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్పటి అశోక్,మండల ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.మంద కృష్ణ మాదిగ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపకుడు,మాదిగ సమాజం మరియు ఇతర అణగారిన దళితుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి.అతను 1994లో ఈ సమితిని స్థాపించాడు మరియు కుల వివక్ష, పిల్లల ఆరోగ్యం,వైకల్య హక్కుల సమస్యలపై పోరాడాడు.మంద కృష్ణ మాదిగ,1965 జూలై 7న జన్మించాడు.అతను 1980లలో కుల వ్యతిరేక కార్యకర్తగా తన ప్రస్థానం ప్రారంభించాడు.మాదిగ దండోర ఉద్యమం ద్వారా,అతను షెడ్యూల్డ్ కులాల లోపల ఉప-వర్గీకరణ డిమాండ్‌ను ప్రచారం చేశాడు,ధర్నాలు,ర్యాలీలు,రైల్ రోకోలు అనేక ఉద్యమాలు నిర్వహించాడు.ఈ ఉద్యమం మాదిగ సమాజానికి,ఇతర అణగారిన దళితులకు అంతర్గత రిజర్వేషన్లు కల్పించాలని దళితుల కోసం అనేక పోరాటాలు చేశాడు అని ఈ సందర్భంగా వారిని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ గ్రామం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మిద్దె ప్రభు,ఉపాధ్యక్షుడు పరిగి భరత్,అంబేద్కర్ సంఘాల సలహాదారుడు మొగిలిగిద్ద ప్రసాద్,మల్కాపూర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గోవర్ధన్,చెన్నయ్య,ఆనం,శ్రీను,నరసింహులు,బన్నీ నర్సింలు,రవి,నరసింహ నాయక్,నసీర్, జంగయ్య,చందు,రాజు,కర్ణాకర్,మాసయ్య,లింగం,సామి,శ్రీనివాస్,శివ,జంగయ్య,లింగం,ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా మొహర్రం వేడుకలు





**యాలాల్ జులై 7 ప్రజా జ్యోతి** యాలాల మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా జరిగాయి. చిన్న పెద్ద తేడా లేకుండా మొహర్రం ఉత్సవాల్లో పాల్గొన్నారు. మొహరం పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కులమతాలకు అతీతంగా పీర్ల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఊరి నడి మధ్యలో వేడుకలు నిర్వహించడం వల్ల గ్రామాలలో పండగ వేడుకలు చూడ ముచ్చటగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ... హిందూ ముస్లిం తేడా లేకుండా ప్రతి సంవత్సరం మొహర్రం ఉత్సవాలను గ్రామంలో ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. నిజవిశ్వాసం కోసం ప్రాణత్యాగం చేసిన మహ్మద్ ప్రవక్త మునిమనుమడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్‌ను స్మరిస్తూ మొహర్రం జరుకుంటున్నట్లు తెలిపారు.

# తాసిల్దార్ కార్యాలయంలో కనీస అవసరాలకు నోచుకోని ప్రజలు

### ఆదాయం ఉన్న ప్రజల అవసరాలు శూన్యం






**కొడంగల్ జులై 6 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయానికి ప్రతినిత్యం వందలాదిమంది వస్తుంటారు. భూముల అమ్మకం, కొనుగోలు తో పాటు మండలంలోని ప్రజలు తమ తమ అవసరాల నిమిత్తం తాసిల్దార్ కార్యాలయానికి వస్తుంటారు ప్రతినిత్యం ప్రభుత్వ నికి అమ్మకం , కొనుగోళ్లతో ఆదాయం వస్తున్న ప్రజల కనీస అవసరాలు మాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు . మహిళల పరిస్థితి మరీ దారుణంగా ఉంటుందని మహిళలు వాపోతున్నారు ప్రజలకు కావలసిన కనీస అవసరాలైన టాయిలెట్ బాత్రూం లు లేకపోవడం తో తాసిల్దార్ కార్యాలయానికి వస్తున్న మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు తదితరులకి చాలా అసౌకర్యంగా ఉంటుందని మహిళలు వాపోతున్నారు . ఇప్పటికైనా అధికారులు తక్షణం స్పందించి టాయిలెట్లు బాత్రూంలని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.ఇదే విషయమై తాసిల్దార్ బి విజయ్ కుమార్ ను ప్రజా జ్యోతి విలేఖరి సంప్రదించగా టాయిలెట్ మరియు బాత్రూంలు ఏర్పాటు చేస్తున్న క్రమంలో ఇబ్బందులు ఏర్పడడంతో జాప్యం జరిగిందని , కార్యాలయానికి వచ్చి పోయే వారికోసం తక్షణం టాయిలెట్ బాత్రూంలను ఏర్పాటు చేయిస్తామని తెలిపారు .

# బి.ఎల్.ఓ.లకు శిక్షణ తరగతులు



**యాలాల్ జులై 7 ప్రజా జ్యోతి** బి.ఎల్.ఓ.లకు (బుత్ లెవెల్ ఆఫీసర్లు) శిక్షణ తరగతులు, ఎన్నికల ప్రక్రియలో వారి పాత్రను మెరుగుపరచడానికి మరియు ఓటర్ల నమోదు, జాబితాల తయారీ వంటి ముఖ్యమైన పనులను సమర్థవంతంగా నిర్వహించడానికి ఉద్దేశించబడ్డాయి. ఈ శిక్షణలో సాధారణంగా ఎన్నికల నియమాలు, నిబంధనలు, ఓటర్ల నమోదు ప్రక్రియలు, ఓటరు జాబితా తయారీ, పోలింగ్ రోజున విధులు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (%జుఎవీ%) నిర్వహణ మరియు ఇతర సంబంధిత విషయాలు ఉంటాయి. సోమవారం యాలాల మండల కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతుల ప్రక్రియను సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీఎల్ఓల శిక్షణ కార్యక్రమాల ప్రధాన లక్ష్యం, ఎన్నికల ప్రక్రియలో వారి నైపుణ్యాలను మెరుగుపరచడం, తద్వారా ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగా మరియు నమ్మదగినదిగా ఉండేలా చూడడమన్నారు. 18 సం" రాలు నిండిన ప్రతీ పౌరుడు కచ్చితంగా ఓటును కల్గి ఉండాలని ఓటు జాబితాలో ఏవైనా పొర పాట్లు ఉన్నట్లు అయితే సరి చేసుకోవడానికి డోర్ టూ డోర్ సర్వే లో పూర్తి స్థాయిలో విచారించి పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకటస్వామి, డిటి కిరణ్ కుమార్, ఆర్ఐలు వేణు, శివ చరణ్, ఎంపీఓ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిడిగుద్దులు గుద్దడంతో వ్యక్తి మృతి

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు



**కొడంగల్ జూలై 07 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామంలో సోమవారం గ్రామానికి చెందిన కానగడ్డ లక్ష్మి భర్త నర్సప్ప రాత్రి 12:30 గంటల సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన ఆటో కాశప్ప తండ్రి మంగప్ప కానగడ్డ లక్ష్మీ ను బలవంతం చెయ్యడానికి ప్రయత్నించగా ఆమె గట్టిగా అరవడంతో పారిపోయినాడని. విషయాన్ని కానగడ్డ లక్ష్మి తన భర్త అయిన నర్సప్ప కు తెలుపగా వారిద్దరు కలిసి ఆటోకాశప్ప తమ్ముడు అయినా నర్సప్ప దగ్గరికి వెళ్లి ఈ యొక్క విషయం గురించి చెప్పగా ఆటో కాషాప్పను పిలిపించి మాట్లాడుతుండగా కానగడ్డ లక్ష్మి భర్త నర్సప్ప ఎందుకు నా ఇంటికి అర్ధరాత్రి పూట వచ్చినావు అని అడుగుతుండగా ఆటో కాశప్ప మరియు అతని భార్య వెంకటమ్మ, పెద్ద నరసప్ప, అశోక్, నరేష్, సత్యమ్మ, ఎల్లమ్మ తదితరులు అందరూ కలిసి నా భర్తను పిడిగుద్దులు గుద్దడం వలన శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడంతో నా భర్తను దౌల్తాబాద్ మండల కేంద్రం లోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకుపోతున్న సమయంలో నా భర్త చనిపోవడం జరిగిందని మృతుని భార్య ఫిర్యాదు మేరకు 304- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని దౌల్తాబాద్ ఎస్సై ఏ రవి గౌడ్ తెలిపారు.

## తహశీల్దార్ కె. ఆనందరావు బదిలీ

**కలెక్టరేట్ సూపరింటెండెంట్‌గా నియామకం**

**పరిగి నూతన తహశీల్దార్ గా జి. వెంకటేశ్వరి**



పరిగి, జూలై 07 (ప్రజాజ్యోతి) : పరిగి మండల తహశీల్దార్‌గా పనిచేస్తున్న కె. ఆనందరావును బదిలీ చేసి, వికారాబాద్ కలెక్టరేట్ సూపరింటెండెంట్‌గా నియమిస్తున్నట్లు వికారాబాద్ జిల్లా కలెక్టర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు. అదేవిధంగా వికారాబాద్ కలెక్టరేట్ డి-సెక్షన్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న జి. వెంకటేశ్వరిని బదిలీ చేసి, వికారాబాద్ జిల్లా పరిగి మండల తహశీల్దార్‌గా నియమించడమైనదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తహశీల్దార్/సూపరింటెండెంట్లు వారి కొత్త పోస్టింగ్‌లను వెంటనే అప్పగించి బాధ్యతలు స్వీకరించాలని అలాగే వాటికి అనుగుణంగా నివేదించాలని కలెక్టర్ ఆదేశాలు జారి చేసారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బొంరాస్ పేట్ జూలై 7 (ప్రజా జ్యోతి: బొంరాస్ పేట్ మండల లోని సబ్ స్టేషన్ పరిధిలోని బొంరాస్పేట్ టౌన్, తుంకిమెట్ల, ఏర్పు మల్ల, నాగిరెడ్డిపల్లి, మెట్ల కుంట, మరియు అనుబంధ తాండల విద్యుత్ వినియోగదారులకు నేడు (మంగళవారం)రోజు బొంరాస్ పేట్ సబ్ స్టేషన్ లో అత్యవసర మరమ్మత్తుల నిమిత్తం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును అని నాగరాజు ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వియోగదారులందరూ విద్యుత్ శాఖతో సహకరించాలని కోరారు.

## ప్రజాపాలనలో రైతుల కష్టాలు,

**ట్రాన్స్ఫార్మర్ కాలిపోయి మూడు నెలలైనా**

**పట్టించుకోని సంబంధిత అధికారులు,**

**స్పీకర్ కు వినతిపత్రం ఇచ్చిన రైతులు,**



ధారూర్ జూలై 07(ప్రజా జ్యోతి) అసలే పంటల కాలం ఆపై రైతులు వరి పంటలు సాగు చేస్తున్నారు. ట్రాన్స్ఫారం కాలిపోయి మూడు నెలలు కావస్తున్న పట్టించుకునే వారే లేరని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం వికారాబాద్ లోని ప్రజాపాలన కార్యాలయంలో ధారూర్ గ్రామ రైతులు ట్రాన్స్ఫారం కాలిపోయి మూడు నెలలు అవుతోందని పట్టించుకునే నాధుడే లేదని గ్రామ రైతులు తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి తమ సమస్యను తెలియ జేశారు.వరినాట్లు వేసే సమయం వచ్చిందని వారి బాధలను చెప్పుకోగా తక్షణమే ట్రాన్స్ఫారం బిగించాలని ఎస్ఇ,డీఈకీ తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్,ఆదేశించారు.కలిసిన వారిలో బి.అంజయ్య, బి.యాదయ్య,శాంతయ్య,బి.చెన్నయ్య,డి.అంజయ్య,ఎన్.అనంతయ్యబి.ప్రవీణ్ టి.నర్సింములు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేసిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**రిజర్వేషన్లతో బీసీలకు న్యాయం జరుగుతుంది**

**గత ప్రభుత్వంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది**

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి**



కూకట్ పల్లి, జూలై 07 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల తరఫున నిలబడిందని ధైర్యంగా గర్వంగా చెప్పగలమని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు గాదె శివ చౌదరి ఓ ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ కాలంలో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత బీసీలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం వారికి అన్యాయం జరుగుతుందని, మన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రహించి రాష్ట్రవ్యాప్తంగా కుల గణన సర్వే చేయించడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు దేశంలో ధైర్యంగా కులగనన చేయించి దాని ఫలితాలను బహిర్గతం చేసిన ఏకైక ధైర్యవంతమైన ముఖ్యమంత మన రేవంత్ రెడ్డి మాత్రమే అని, గతంలో బీసీల జాబితా నుంచి తొలగించిన 26 ఉప కులాలను కూడా బీసీల జాబితాలో చేరుస్తామని ఎక్స్.సీఎం కెసిఆర్ అన్నారు కానీ, చేయలేకపోయారు. కానీ మన యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేర్చుతామని తెలియజేశారు. రిజర్వేషన్లతో సహా, బీసీలకు న్యాయం జరుగుతుంది. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు కూడా కుటుంబ సర్వే చేయించారు. కానీ సర్వే రిజల్ట్ అనేది బయటకు బహిర్గతం చేయలేదు. దీనివల్ల మన కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం అయింది. గత ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం జరిగిన మాట వాస్తవం. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు శాసనసభ ఆమోదం తెలియజేయడం జరిగింది. కేంద్ర ఆమోదం కోసం ఎదురు చూస్తున్నాం. ఒకసారి రిజర్వేషన్ల ఆమోదం పొందిన వెంటనే వారికి న్యాయం జరుగుతుందని తెలియజేస్తున్నాం. దేశవ్యాప్తంగా కేంద్ర బీజేపీ కూడా బీసీ రిజర్వేషన్ల బిల్లు దేశవ్యాప్తంగా అమలు చేయాలి. వెనకబడిపోయిన బీసీలకు న్యాయం జరుగుతుంది. బీసీలు, ఎస్సీల అభివృద్ధి కోసం అన్ని పార్టీలు కాంగ్రెస్తో కలిసి ముందుకు రావాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు గాదె శివ చౌదరి తెలిపారు.

## ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



కొడంగల్ జూలై 07 ప్రజా జ్యోతి న్యూస్ : ఎస్సీ వర్గీకరణ సాధనకు మందకృష్ణ మాదిగ చేస్తున్న కృషి అనిర్వచనీయమని వర్గీకరణ సాధించేంతవరకు శ్రమించేది లేదని పట్టుబట్టి వర్గీకరణ సాధించారని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఆర్. అంజి మాదిగ, అంబేద్కర్ ప్రజా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ బాబు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ లు అన్నారు, కోడంగల్ లోని మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించారు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంజి అధ్యక్షతన నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనకు మందకృష్ణ మాదిగ చేస్తున్న కృషి అనర్వచనీయమని వర్గీకరణ సాధించేంతవరకు విశ్రమించలేదన్నారు, ఎంఆర్పిఎస్ ఆవిర్భావం ఓ చరిత్ర అని స్థాపించిన మందకృష్ణ మాదిగ జాతికే వన్నె తెచ్చారని ఆయన తన జాతి అభివృద్ధితోపాటు దివ్యాంగులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు, ఈ కార్యక్రమంలో రవికుమార్ మాదిగ. ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ దస్తప్ప, మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం 31 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ద్వారా ఎస్సీ వర్గీకరణ వరకు ఎంతగానో కృషి చేసిన ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల త్యాగ ఫలితంగానే వర్గీకరణ సాధ్యమైందని తద్వారా అన్ని వర్గాల ప్రజలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అన్ని వర్గాల ప్రజలు ముందుకు సాగాలని ఇకనుండి ఎటువంటి భేద అభిప్రాయాలు పెట్టుకోకుండా ఎస్సీల్లో ఉన్న ఉప కులాలు ఐక్యమత్యంతో ముందుకు నడవాలని తద్వారా రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ కొడంగల్ కన్వీనర్ మధు మాదిగ. అంబేద్కర్ సంఘం నాయకులు జగన్.యంగ్ లీడర్ బాల్‌రాజ్ గౌడ్. అజయ్. శేఖర్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి**



కూకట్ పల్లి, జూలై 07 (ప్రజా జ్యోతి) : కుక్కట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తూ అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కట్టుబడి ఉన్నామని బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికె పూడి గాంధీ, కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ల సహకారంతో బస్తీలో జరుగుతున్న సిసి రోడ్ నిర్మాణ పనులను సోమవారం స్థానిక నేతలతో కలిసి చంద్రారెడ్డి పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో సిసి రోడ్ నిర్మాణ పనులను చేపట్టి సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజల అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికార కాంట్రాక్టర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్ భగవంతు రెడ్డి, కోశాధికారి నర్సింలు ముదిరాజ్, నేతలు వనం ఆంజనేయులు, శ్రీనివాస్, వీరబాబు, వెంకటేష్ మేస్త్రి, నరసింహారెడ్డి, భాస్కర్ గుప్తా, డి తిరుపతిరెడ్డి, యాదగిరి, లక్ష్మీనారాయణ, అమర్నాథ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# సారూ.. ట్రాన్స్‌ఫార్మర్‌ను జర పక్కకు తొలగించండి




**కుత్బుల్లాపూర్ జులై 7 (అరుణ ప్రభ )** సూరారం ఎక్స్ రోడ్లో ఉన్నటువంటి ట్రాన్స్ఫారం చాలా ప్రమాదకరంగా మారిందని రాకపోకలు భారీ వాహనాలు కాలనీలకు వెళ్ళేటప్పుడు దానికి తలిగే ప్రమాదం ఉందని ఒకసారి తగిలినట్టుగా తెలుస్తుందని ఇది తగిలితే పెద్ద ప్రమాదం సంభవించొచ్చని ఆర్టీసీ బస్సు గానీ స్కూల్ బస్సు కానీ కలిగినచో పిల్లలకు పెద్ద ప్రమాదం ఉందని, ఇట్టి విజయమై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా అధికారులు పట్టించుకోవడంలేదని ఇకనైనా దాన్ని తొలగించే ఏర్పాటు చేయాలని జోనల్ మిషనర్ కి స్థానిక సర్కిల్ కమిషనర్లకు కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జోనల్ మిషనర్ మాటల్లుడుతూ త్వరలో తొలగిస్తామనీ అన్నారు,కానీ జంట సర్కిలలో బహుళ .అంతస్తులు నిర్మించి సొంతంగా ట్రాన్స్ఫారాలు స్థలం విడవకుండా రోడ్లపై ఏర్పాటు చేయడం చాలా ప్రమాదకరమని భవిష్యత్తులో ఏదైనా పైప్ లైన్ వేయాలంటే రోడ్లను పగలగొట్టవలసి వస్తుందని ఇకనైనా ట్రాన్స్ఫారం వేసేటప్పుడు మున్సిపల్ యొక్క అనుమతి లేనిది రోడ్లపైన ట్రాన్స్ఫర్ చేయకుండా జిహెచ్ఎంసి అధికారులు ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ కు నోటీసులు ఇవ్వాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.జోనల్ పరిధిలో నాణ్యతలేని ప్లాస్టిక్లు నివారించాలని మరియు ప్లాస్టిక్తో చేసిన ఇస్తరాకులను కూడా మార్కెట్లో రాకుండా చూడాలని తయారుదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వివిధ దేవస్థానాల వద్ద ప్లాస్టిక్ కవర్లు ఇవ్వకుండా వారికి పండుగ సందర్భంగా చెక్కులు ఇస్తున్న సందర్భంగా ప్రతి కమిటీ సభ్యునికి వివరంగా తెలియజేయాలని జోనల్ కమిషనర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది

## కాంగ్రెస్ పార్టీలో చేరిక



**కుత్బుల్లాపూర్ జులై 7(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ -23వ డివిజన్ లోని ప్రగతి నగర్ అధ్యక్షులు పోచంపల్లి రమేష్ మరియు నాగరాజు మిత్రబృందం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరడం జరిగింది . ఈ కార్యక్రమంలో శివ ప్రసాద్, సోహెల్, వంశీ, మధు, భార్గవ్, ఎస్ తేజ, శ్రీనివాస్, టి పరమేష్, శోభన్, అఖిల్, మహేష్, రాజు, గురువాహీ, పీ నవీన్, రాజేష్, సాయి, రాజేష్, రమేష్ బాబు, సత్యనారాయణ, గాంధీ, మాధవి, సంపత్ రెడ్డి, శ్రీనివాసరాజు, టి గాంధీ, నాని, నాయుడు, నాగేష్, సన్నీ యాదవ్, రాము, నిఖిల్, రాము పాల్గొన్నారు.

## ఏఐ-ఆధారిత ఎంసీపీ సెర్వర్ ఆవిష్కరించిన ఫై మనీ




**హైదరాబాద్, జూలై 07 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ ద్రవ్య నిర్వహణ ప్లాట్‌ఫాం అయిన ఫై మనీ దేశంలో తొలిసారిగా ఒక వ్యక్తిగత ఆర్థిక ఎంసీపీ సెర్వర్‌ను ఆవిష్కరించిందని ఫై మనీ సహ వ్యవస్థాపకుడు సుజిత్ నారాయణన్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆర్థిక వ్యవహారాలు, బ్యాంకు లావాదేవీలు, పెట్టుబడి యాప్‌లు, స్టాక్‌లు, మ్యూచువల్ ఫండ్లు, రుణాలు, క్రెడిట్ కార్డులు అన్నీ ఒకేచోట చూసుకోవచ్చున్నారు. ఏఐ టూల్‌ను ఉపయోగించి, ఈ వ్యూను ఏఐ అనుకూల ఫార్మాట్‌లో షేర్ చేయొచ్చని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షుడు రామచంద్రరావును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన భాస్కర్ రెడ్డి



**కూకట్ పల్లి, జులై 07 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షుడి గా రామచంద్ర రావు నియామకమయ్యారు. ఈ సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి ఆయన నివాసంలో మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీలో రామచంద్ర రావు అంచలంచలుగా ఎదుగుతూ తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక ఎన్నికలలో బిజెపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తామని అన్నారు.

## సమస్యలపై జోనల్ కమిషనర్ తో పాదయాత్ర నిర్వహించిన రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, జూలై 07 (ప్రజాజ్యోతి):** డివిజన్ లో నెలకొన్న సమస్యలపై శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్ భోర్కడే తో కలిసి పాదయాత్ర చేపట్టిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి డివిజన్లో నెలకొన్న సమస్యలు చేపట్టవలసిన అభివృద్ధి పనుల కోసం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే, డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి గారితో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, గోపినగర్, నెహ్రూ నగర్, లింగంపల్లి, పాపిరెడ్డి నగర్ లో పర్యటించారు.బస్తీల్లో చేపట్టవలసిన సిసి రోడ్లు, డ్రైనేజీ పైప్ లైన్, వాటర్ పైప్ లైన్ల ఏర్పాటుకు కావాల్సిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన జోనల్ కమిషనర్. కార్పొరేటర్ మాట్లాడుతూ.. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు పెండింగ్లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా గోపినగర్ లో నూతన కమిటీ హాల్,అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న లింగంపల్లి కమిటీ హాల్, పాపిరెడ్డి నగర్ కమిటీ హాల్,పాపిరెడ్డి నగర్ లింక్ రోడ్డు, పలు కాలనీల్లో నూతనంగా ఓపెన్ జిమ్స్, పాపిరెడ్డి నగర్ కల్వర్ట్ పనులు,అలిండ్ మెయిన్ గేట్ ఎదురుగ నుండి హనుమాన్ టెంపుల్ వరకు స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జోనల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు.చెరువుల సుందరీకరణ, పార్క్ ల అభివృద్ధి చేపట్టాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డిఈ ఆనంద్, ఈఈ శిరీష, ఏయం హెచ్ ఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, యుబిడి మేనేజర్ విక్రమ్ చంద్ర, యూబిఓ డిప్యూటీ డైరెక్టర్ అమృతమ్మ, టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకట రమణ, యుబిడి ఏంటమలజీ ఏఈ తనూజ ,డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సుభాష్,సురేష్, కృష్ణ, యుబిడి సూపెర్వైసర్ గోపాల్,ప్రభాకర్, రేణు, సాయి, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ సిఐ శివ ప్రసాద్ ను కలిసిన గుండె గణేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి, జూలై 07 (ప్రజాజ్యోతి):** మియాపూర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం మియాపూర్ పోలీస్ స్టేషన్ కి నూతనంగా వచ్చిన సీఐ పి శివ ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాణిక్యరావు,గుండె గణేష్ ముదిరాజ్, పట్టాభిరామ్, విజయేందర్ సింగ్ ,జాజీరావు శీను,రాము ,రవికాంత్, డేవిడ్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సోదరిమణులకు అన్ని విధాలుగా అండగా ఉంటా

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**



**శేరిలింగంపల్లి, జూలై 07 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం సోమవారం ప్రత్యేక పట్టణ మహిళా సమైక్య మీటింగ్ ను కార్పొరేటర్ వార్డ్ ఆఫీసులో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలకు రావాల్సిన వడ్డీ లేని రుణాలను 2023 - 2024, 2024- 2025 సంవత్సరానికి గాను ప్రభుత్వము ఈ వారంలో జమ చేయడానికి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా వార్డ్ స్థాయిలో సమైక్య మీటింగ్లను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలను అందరికీ తెలియజేయవలసిందిగా సూచించమని అన్నారు. సర్కిల్ పరిధిలో మంజూరైనటువంటి వడ్డీ లేని రుణాల చెక్కులను %ౌ% త్వరలోనే నియోజకవర్గం వారీగా పంపిణీ కార్యక్రమం చేపడతామని అన్నారు. ప్రతిఒక్క మహిళా స్వయం సహాయక సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలతో పాటు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకుల ద్వారా రుణాల సదుపాయం పొంది అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగమల్లేశ్వరి, కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీకాంత్ యూసీడి సిబ్బంది, టీ ఎల్ ఎఫ్ అధ్యక్షురాలు వీణ, శేరిలింగంపల్లిలోని సమైక్య అధ్యక్షురాళ్లు, ఆర్ పీ లు తదితరులు పాల్గొన్నారు.

## జిమ్క్విన్ జిమ్నాస్టిక్స్‌లోది గాడియం స్కూల్‌కు పథకాలు




**హైదరాబాద్, జూలై 07 (ప్రజా జ్యోతి) :** జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ ఈవెంట్ 'జిమ్క్విన్ 2025' రెండో ఎడిషన్ లో ది గాడియం స్కూల్ అద్భుతమైన ప్రదర్శనతో అత్యధిక పతకాలను సాధించి అగ్రస్థానంలో నిలిచిందని స్కూల్ డైరెక్టర్ కె.కీర్తి రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ దేశంలోని 15 రాష్ట్రాలకు చెందిన వివిధ అకాడమీలు, స్కూల్స్ నుంచి వచ్చిన దాదాపు 850 మంది యువ జిమ్నాస్ట్‌లు రిథమిక్ జిమ్నాస్టిక్స్, డ్యాన్స్ జిమ్నాస్టిక్స్, ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్, ఫ్లోర్ రొటీన్స్ గ్రూప్ అక్రోబాటిక్స్ ఈవెంట్లలో తమ ప్రతిభను, అంకితభావాన్ని ప్రదర్శించారని పేర్కొన్నారు. సోమవారం జరిగిన ముగింపు వేడుకలో విన్నర్లకు మెడల్స్ అందజేసినట్లు చెప్పారు.

# ఒక్క ఏడాదిలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేసిన ఘనత మాది

**రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి..**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**డిసిసిబి బ్యాంక్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..**

**డీసీసీబీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి**

**చేగుర్ ప్రాథమిక వ్యవసాయ సంఘం భవన నిర్మాణానికి గోదాంకు భూమి పూజ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి**



**నందిగామ, జూలై 07(ప్రజాజ్యోతి):** రైతు సంక్షేమమే ద్యేయంగా ఒక్క ఆర్థిక సంవతంలోనే వ్యవసాయ రంగానికి 21వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గము నందిగామ మండలం చేగుర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవన నిర్మాణానికి, గోదాంలకు ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి భూమి పూజ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర అధికారులు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది వ్యవధిలోనే రాష్ట్రంలో ఉన్న 25 లక్షల రైతులకు 21వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అంతేకాకుండా కేవలం 9 రోజుల వ్యవధిలోనే 9000 కోట్ల రైతు భరోసానిచ్చి రైతాంగానికి తమ ప్రభుత్వం రైతులపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.



రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు జంగా నరసింహా యాదవ్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ చేగూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అశోక్, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు, కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి నేతలు రఘునాయక్ ఇబ్రహీం కుమారస్వామిగౌడ్, మంకాల శ్రీశైలం తుపాకుల శేఖర్ సీతారాం కేకే కృష్ణ,కొమ్ము కృష్ణ, వెంకటా చారి, దామోదర్ రెడ్డి బక్కన యాదవ్,చంద్ర పాల్ రెడ్డి,చంద్ర శేఖర్,రాజశేఖర్ ,వేణు గోపాల్, వీరేందర్,పనుల బుచ్చయ్య,శ్రవణ్, పెబ్బే శ్రీశైలం, ఆవుల శివ శంకర్ బుగ్గ సాలయ్య పాలకవర్గ సభ్యులు, రైతులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పది గంటల పని విధానాన్ని రద్దు చెయ్యాలి

**సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**




**బాలానగర్, జులై 07 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని కైతలాపూర్ డంపింగ్ యార్డ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని పది గంటల పని విధానం జీవో నెంబర్ 282 వెంటనే రద్దు చేయాలని జీవో కాపీలను దగ్నం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ మల్కాగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనా అని చెప్పి ప్రజలను,కార్మిక వర్గాన్ని యాజమాన్యాల దగ్గర బానిసలుగా ఉండే జీవోలను తీసుకువస్తూ ప్రజాపాలనడం సమంజసం కాదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కార్మిక వర్గం శ్రమదోపిడికి విపరీతంగా గురవుతున్నారని మా గోడు ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదు అని కార్మిక వర్గం ఆలోచనలు చేస్తూ ఉంటే, మరింత యాజమాన్యాలకు %ౌ%లాభం చేకూర్చడం కోసం జీవో నెంబర్ 282 వ తీసుకురావడం అనేది అహంకార పూరిత చర్య అని అన్నారు. వెంటనే జీవో నెంబర్ 282 ను రద్దు చేయాలి అన్నారు. కార్మికులపై చిత్తశుద్ధి ఉంటే 73 షెడ్యూల్ పరిశ్రమంలో కనీస వేతనాలజీవోలను సవరించక దాదాపు

ఏడు సంవత్సరాలు అవుతున్న వాటిని పట్టించుకున్న పాపాన పోకుండా కార్మికులను మరింత బానిసలుగా చేసే 10గంటల విధానం తీసుకురావడం అనేది యాజమాన్యాలకు కోమ్ముగాయడమే అని అన్నారు. జీవో నెంబర్ 282ను నెంబర్ ను రద్దు చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేస్తామని, కార్మికుల అందరిని ఐక్యం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎం గిరి, శివాజీ, మహ్మద్, సోమయ్య, అఖిల్, ప్రవీణ్, రాఘవేంద్ర, మల్లేష్, నరేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిధులున్నా...నిర్లక్ష్యం!

**చర్లగూడ బ్రిడ్జి పనుల్లో నిండుకున్న అలసత్వం**

**శంకుస్థాపన చేసి మూడేళ్లు ముందుకు సాగని పనులు**

**అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి పనులను పూర్తి చేయాలి**

**మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కంపేట ఆంజనేయులు**

**ప్రజావాణిలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేత**



**చేవెళ్ల జూలై 07(ప్రజా జ్యోతి):** చర్లగూడ బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి 9 కోట్లు మంజూరయ్యాయి. నిధులున్నా నిర్మాణ పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. శంకుస్థాపన చేసి మూడేళ్లు అవుతున్న పనులు ముందుకు సాగ డం లేదు. బ్రిడ్జి వద్ద నిత్యం ప్రమాదాలు జరుగు తున్న అధికారులకు పట్టింపు లేదు. నిర్మాణ పను లు పూర్తి చేయకపోతే గ్రామస్తులు పోరాటానికి సిద్ధమవుతున్నారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం చర్ల గూడ గ్రామ బ్రిడ్జి అసంపూర్తిగా ఉండడంతో గ్రామ ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కంపేట ఆంజనేయులు అన్నారు. అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సోమవారం చేవెళ్ల ఆర్డీవో కార్యా లయంలో ఏవో కు వినతి పత్రం అందజే శారు. అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి వల్ల ప్రజలు నానా ఇబ్బం దులు పడుతున్నారని అన్నారు. బ్రిడ్జి వివిధ రోడ్లను అన్నింటిని కలిపి శంకుస్థాపన చేసి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్న అప్పటి నుండి ఇప్పటి వరకు 30% కూడా పనులు పూర్తి చేయకపోవడంతో గ్రామ స్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిధులు మంజూరు అయిన్నప్పటికి బ్రిడ్జి రోడ్ల పనులు ముందుకు సాగడం లేదు. అంతే కాకుండా గతంలో ఇదే వాగులో గ్రామస్తులు ఇద్దరు మరణించారు. అయినప్పటికి అధికారులు నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తుం డడం ఏంటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. 3 సంవత్సరాల క్రితం చర్లగూడ బ్రిడ్జి, షాబాద్ మెయిన్ రోడ్డు నుండి అప్పల్లిగూడ రోడ్డు, చెర్ల గూడ నుండి చెరువు కట్ట వరకు రోడ్డు మొత్తానికి కలిపి 9 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయినప్పటికీ నిర్మాణ అలసత్వానికి కారణాలు ఏంటని గ్రామస్తులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. అంతే కాకుండా వర్షాలు కురుస్తున్న సమయంలో గ్రామ ప్రజలకు విద్యార్థులకు, రైతులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి చెర్లగూడ బ్రిడ్జి రోడ్లకు సంబంధించిన నిర్మాణ పనులను వేగవంతం చేయాలనీ లేనిపక్షంలో సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడమే కాకుండా గ్రామ ప్రజలందరిని ఏకం చేసి బ్రిడ్జి నిర్మాణం రోడ్లను పూర్తి చేసేవరకు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం అవుతామని అధికారులను ప్రజాప్రతిని ధులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ం జిల్లా కార్యదర్శి చొక్కంపేట చంద్రశేఖర్, జిల్లా నాయకులు మల్కాపురం సత్యనారాయణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ సమస్యల పరిష్కారానికి కృషి

**ఎమ్మెల్యే శ్రీగణేష్ కు కృతజ్ఞతలు తెలుపుతున్న అంబేద్కర్ నగర్ బస్తి వాసులు**

**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ జులై .7 . ( ప్రజా జ్యోతి )** కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో వుంటూ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డు 6 అంబేద్కర్ నగర్ లో ఎన్నో ఏళ్ళ నుంచి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల బస్తీ వాసులు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు.

బస్తీ వాసులు తాము ఎదుర్కొంటున్న, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే శ్రీగణేష్ దృష్టికి తీసుకువెళ్లారు వెంటనే స్పందించిన అయన సంబంధిత అధికారులతో మాట్లాడి అంబేద్కర్ నగర్ బస్తీ లో ఇటీవల పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయించడు

ఈ నేపథ్యం లో సోమవారం ఎమ్మెల్యే



శ్రీగణేష్ నివాసంలో కలిసి న బస్తి వాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని, దానికి మీ అందరి సహకారం అవసరమని,మీరందరూ అండగా ఉంటే నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలుపుతానని తెలిపారు.కార్యక్రమం లో బాలరాజ్ లక్ష్మి , పద్మ , శ్రీను బాలు తదితరులు పాల్గొన్నారు

# వికలాంగులకు పెండింగ్ పెన్షన్ మంజూరు చేయాలి

**వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్**



**చేవెళ్ల జూలై 07(ప్రజా జ్యోతి):** వికలాంగులకు పెండింగ్ పెన్షన్ మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పెండింగ్ పెన్షన్ మంజూరు వికలాంగుల కార్పొరేషన్ బలోపేతం చేయాలని కోరుతూ స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెండింగ్ పెన్షన్ మంజూరు చేయకపోవడం వలన వికలాంగులు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వికలాంగుల కార్పొరేషన్ కోసం అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకొని ప్రతి జిల్లాలో టిసిపిసి కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. చేయూత పెన్షన్ కొరకు 24.56 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని పెండింగ్ పెన్షన్ మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలని సూచించారు. తెలంగాణ పంచాయతీ రాజ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ చట్టాలకు సవరణ చేసి స్థానిక గ్రామపంచాయతీ మండల జిల్లా పరిషత్ మున్సిపాలిటీలలో వికలాంగులకు ప్రాధాన్యత కల్పించేందుకు అసెంబ్లీలో ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు. వికలాంగుల కోసం కొన్ని రాష్ట్రాలలో స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో చట్టాలు చేశారని గుర్తు చేశారు. వికలాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఉపాధ్యక్షుడు నాగేష్ సభ్యులు రామ్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన అనాధల హక్కుల సంస్థ అధ్యక్షులు బొక్క వెంకటయ్య**



**హైదరాబాద్, జూలై 07 (ప్రజా జ్యోతి) :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపినట్లు అంజలి తెలంగాణ అనాధల హక్కుల పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, అనాధ హక్కుల పోరాట వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మంద కృష్ణ మాదిగ, వారి కుటుంబం సభ్యులు ఎల్లపుడు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

**ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. నరసింహ**




చేవెళ్ల జూలై 07(ప్రజా జ్యోతి): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రాడ్యుయేట్ టీచింగ్ అసిస్టెంట్ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. నరసింహ తెలిపారు. గ్రాడ్యుయేట్ టీచింగ్ అసిస్టెంట్ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం, రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నరసింహ మాట్లాడుతూ. ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించి, ఉపాధ్యాయులకు సంబందించిన బదిలీలతో కూడిన అన్ని క్యాడర్లలో ప్రమోషన్ ఇవ్వాలని ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, టీ. సుధాకర్, సంఘ కార్యవర్గ సభ్యులు జి.వి. రమణకుమార్, జె. రజనీకాంత్ రెడ్డి, బి. వీరన్న, టీ. సునీత,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



శామీర్ పేట్, జూలై 07,(ప్రజాజ్యోతి) కుటుంబ కలహాల కారణంగా ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...... శామీర్ పేట్ గ్రామానికి చెందిన బొసాల నరసింహ ( 26) వృత్తి రిత్య డ్రైవర్ గా పనిచేస్తుంటాడు. గత 8 నెలల క్రితమే వివాహం జరిగింది. నరసింహ వృత్తి రిత్య ఉత్తరప్రదేశ్ కి వెళ్ళాడు. తన భార్య అమీర్పేట్ లోని తన పుట్టింటికి వెళ్ళింది. నరసింహ ఉత్తరప్రదేశ్ నుండి తిరిగి వచ్చి తన భార్యకు ఫోన్ చేసి ఇంటికి రావాలని కోరడంతో తన భార్య మద్యం మానేస్తే కానీ, నేను రాను అనడంతో వీరి మధ్య ఇద్దరికీ ఫోన్లోనే వాగ్వాదం చోటుచేసుకుంది. మనస్థాపానికి గురైన నరసింహ ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మాదిగల ఆత్మగౌరవం నిలబెట్టింది

# ఎమ్మార్పీఎస్ ఉద్యమం



**ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**ఉద్యమానికి సహకరించిన శ్రేయోభిలాషులకు సన్మానం**

యాచారం, జులై 07 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మూలి మహేష్ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేశారు. అనంతరం నాయకులు మాట్లాడారు. 30 ఏళ్ల సుదీర్ఘకాలంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం ద్వారా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అనేక విజయాలు సాధించారని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిందని, వికలాంగుల కన్నీళ్లు తుడిచిందని, ఆరోగ్య శ్రీ పథకాన్ని సాధించిందని ఇలా ఎన్నో విజయాలు సాధించిందని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహకరించిన శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ, మాజీ సర్పంచ్ మారోజు కలమ్మ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జోగు కృష్ణను నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు మస్కు మహేందర్, చింతుల్ల సాయిలు, జోగు అంజయ్య, మస్కు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ అభివృద్ధే లక్ష్యం

**బోర్డు సభ్యురాలు భానుక నర్మద..**



తిరుమలగిరి జూలై 7 (ప్రజాజ్యోతి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని పరిధిలోని అన్ని వార్డులు అభివృద్ధి లక్ష్యంగా నిధులు సమీకరిస్తున్నామని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద అన్నారు. 7వ వార్డులో మూడు ప్రాంతాల్లో కంటోన్మెంట్ బోర్డ్ నిధులతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను సోమవారం ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు రవి కాలనీలో 7.5లక్షలు,ఎస్ పి కాలనీలో 6లక్షలు,లాల్ బజార్ లోని శాస్త్రి నగర్ లో10లక్షల బోర్డు నిధులతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం పనులను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు.మల్కాజ్గిరి ఎంపి ఈటెల రాజేందర్ సహకారంతో బోర్డులోని అన్ని వార్డులలో నిధులు మంజూరు చేయిస్తు ఆయా వార్డుల ప్రజల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఆయా బస్తీ వాసుల సమస్యలైన సీసీ రోడ్ లు,బిటి రోడ్ లు,కమ్యూనిటీ హాల్ కి సంబంధించి ఎంపి దృష్టికి తీసుకెళ్ళి ఆయన సహకారంతో త్వరలోనే పరిష్కరిస్తామని ఆమె హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు పవన్ కుమార్,ప్రశాంత్,ప్రభు,మనోహర్,శ్రీధర్ రెడ్డి,విశ్వంత్ ,శ్రీనివాస్,మహేందర్,బస్తీవాసులు మల్లికార్జున్ రావు,కేశవ్ కుమార్,విజయ శాస్త్రి,ప్రసాద్,అనిల్ కుమార్,అనిల్ జైన్,అర్జున్ యాదవ్,ఆశ జ్యోతి,గాయత్రి ,సుధ,మురళి,మధు,ఉత్తమ్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా అన్నెపు ప్రభు ముదిరాజ్ ఎన్నిక

**భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటా**

**జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్**



రాజేంద్రనగర్, జూలై 07 (ప్రజా జ్యోతి) భవన నిర్మాణ కార్మికులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ అన్నారు.సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ఏఆర్ దేవరాజ్ భవన్ లో జరిగిన ఏఐటీయూసీ (ఓబిసి) సమావేశంలో శంషాబాద్ చెందిన అన్నెపు ప్రభు ముదిరాజ్ ను భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడిగా ప్రకటించిన ఏఐటీయూసీ ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ గౌడ్, ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఈ పదవి నాపై మరింత భారం పెంచిందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఎప్పుడు సమస్య ఉన్న ముందు వరుసలో ఉండి వాళ్ళ సమస్య పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. కార్మికుల హక్కుల సాధనకై రాష్ట్ర, జిల్లా నాయకత్వం ఆదేశాల మేరకు పోరాటాలు చేస్తానని అన్నారు.

# వార్డ్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ



కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** గడ్డిఅన్నారం డివిజన్ జిహెచ్ఎంసి వార్డ్ కార్యాలయంలో కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీల సందర్భంగా అధికారుల హాజరు, కార్యాలయ నిర్వహణ పరిస్థితులు, పరిసరాల పరిశుభ్రతను సమీక్షించారు. కార్యాలయంలో కొంతమంది అధికారులు హాజరుకాకపోవడం, పరిసరాల్లో గందరగోళం, చెత్త వాతావరణం ఉండటాన్ని గమనించిన కార్పొరేటర్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలతో వార్డ్ కార్యాలయానికి వస్తున్నారు. కానీ సిబ్బంది అందుబాటులో లేకపోవడం, కార్యాలయం చుట్టూ చెత్త, వీధి కుక్కలు తిరగడంలాంటి ఘటనలు ప్రజల భద్రతకు ప్రమాదంగా మారుతున్నాయి. ఇటీవల వార్డ్ కార్యాలయం వద్ద కుక్కలు ప్రజలపై దాడి చేసిన ఘటనలు తీవ్రమైనవి. ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని ఈ సందర్భంగా అన్నారు

వర్షాకాలంలో భాగ్యనగరంలో తక్షణ సహాయక చర్యల కోసం ప్రభుత్వం నియమించిన హైడ్రా డిఆర్ఎఫ్ సిబ్బంది ఇప్పటికే విధుల్లో ఉన్నారు. ఈ సందర్భంలో సిబ్బంది కార్పొరేటర్ ని కలిసి తమకు ప్రత్యేక గది వార్డ్ కార్యాలయంలో కేటాయించాలని సిబ్బంది కార్పొరేటర్ ను కోరారు అందుబాటులో ఉన్న గదిలో తాత్కాలికంగా ఉండే ప్రయత్నం చేసినప్పటికీ, పూర్తిగా వాటర్ లీకేజ్ ఉండటంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు.

# విధుల్లో బాగంగా గస్తీ పోలీసులు నిత్యం అప్రమత్తంగా ఉండాలి

## డిసిపి సాధన రష్మీ పెరుమాల్

**తిరుమలగిరి జులై 7 (ప్రజాజ్యోతి)** గస్తీ పోలీసులు తమ విధుల్లో భాగంగా నిత్యం అప్రమత్తంగా ఉంటు,ప్రజలకు రక్షణ కల్పించాలని నార్త్ జోన్ డిసిపి సాధన రష్మీ పెరుమాల్ సూచించారు.బోయినపల్లి పోలీస్ స్టేషన్ కు చెందిన చంటి,ప్రవీణ్ అనే కానిస్టేబుల్ లు శనివారం అర్ధరాత్రి మిలిటరీ డైరీ ఫాం రోడ్ లో గస్తీ నిర్వహిస్తున్నారు.గస్తీ నిర్వహిస్తున్న సమయంలో గుర్తుతెలియని ఓ కారు రాత్రివేళ రోడ్డు పక్కన నిలిపి ఉంచడంతో అనుమానం వచ్చిన కానిస్టేబుల్ లు తనిఖీ చేయడానికి వెళుతున్న క్రమంలో కానిస్టేబుల్ ల ద్విచక్ర వాహనాన్ని కారు డ్రైవర్ బలంగా ఢీకొట్టి పారిపోయాడు.ఈ ఘటనలో ప్రవీణ్ కు కాలు విరిగి తీవ్ర గాయాలు కాగా,చంటికి సైతం గాయాలయ్యాయి.వారి పిర్యాదు మేరకు ఆ కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు బేగంపేట ఎసిపి గోపాలకృష్ణమూర్తి తెలిపారు.బోయినపల్లి పోలీసులు సిసి కెమెరాలు ఆధారంగా కారును,ఆ నిందితడి కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.



విధుల్లో భాగంగా గాయాలపాలై సికింద్రాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ లను సోమవారం డిసిపి,ఎసిపి తో కలిసి పరామర్శించి,వైద్యులను వారి ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

వారి వెంట సిఐ తిరుపతి రాజు,పలువురు ఎస్ఐలు ఉన్నారు.

# పారిశుద్ధ కార్మికుల సేవలు సమాజంలో ఎంతో విలువైనవి

**తిరుమలగిరి జులై 7 (ప్రజాజ్యోతి)** పారిశుధ్యం నిర్వహణలో పారిశుద్ద కార్మికుల పాత్ర ఎంతో కీలకమైందని మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.వెస్ట్ మారేడ్ పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు శానిటేషన్ కిట్ లను సోమవారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నిత్యం మన చుట్టు ఉండే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించగలరని అన్నారు.మనం నివసించే పరిసర ప్రాంతాలను పారిశుద్ధ కార్మికులు నిత్యం పరిశుభ్రంగా ఉంచడంతోనే మనమంతా హాయిగా జీవిస్తున్నామని అన్నారు.అలా ఎంతో క్లిష్టమైన విధులు నిర్వహించే పారిశుధ్య కార్మికుల విధుల నిర్వహణతో పాటు తమ ఆరోగ్యం పట్ల కూడా తగిన



జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ప్రజలు కూడా చెత్త,వ్యర్థాలు రోడ్లపై వేయకుండా పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ పాండు నాయక్,శానిటరీ ఇన్ స్పెక్టర్ ధన గౌడ్,శానిటరీ సిబ్బంది జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడ మాసంలో అమ్మవారిని పూజిస్తే అన్ని శుభశకునాలే..

## బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్

ఆలయంలో పూజలు చేస్తున్న జంపన ప్రతాప్.





**తిరుమలగిరి జులై 7 (ప్రజాజ్యోతి)** ఆషాడ మాసం పురస్కరించుకుని సికింద్రాబాద్ లో ప్రసిద్ధిగాంచిన ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సోమవారం ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్బంగా ఆలయ అర్చకులు ఆయనను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆయన మాట్లాడుతు ఆషాడ మాసంలో ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని పూజిస్తే అన్ని శుభశకునాలే జరుగుతాయని అన్నారు.తెలుగు ప్రజలందరిపై ఆ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.తెలుగు రాష్ట్రాలలో సకాలంలో వర్షాలు పడి తెలంగాణ రైతులు సుభిక్షంగా ఉండాలని,అదేవిధంగా తెలంగాణ సిరి సంపదలకు నిలయంగా వెలగాలని కోరుకున్నానని ఆయన తెలిపారు.అనంతరం కంటోన్మెంట్ బోర్డు 3వ వార్డు బాలంరాయి ఈద్గా అంబేద్కర్ నగర్లో ప్రసిద్ధి చెందిన గౌస్ ఈ ఆజామ్ దస్తగిర్ దర్గా పునర్నిర్మాన పనులను ఆయన ప్రారంభించారు.హిందు ముస్లింల ఐక్యత మత సామారస్యానికి ప్రతీక అని అన్నారు.దర్గా పునరనిర్మాణానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రంలో ఎండి అస్గర్,ఎండి అస్లాం,మహమ్మద్ రఫీక్,చందబాను,సాంసన్ రాజు,నరేష్,దాల్ రాజు,శంకర్,డబ్బెట శ్రీనివాస్,జగదీష్, ప్రశాంత్,పాండు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలి

## మండల కాంగ్రెస్ అధ్యక్షులు మస్కు నరసింహ



**యాచారం, జులై 07 (ప్రజాజ్యోతి):** నేడు మండలంలో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ కోరారు. మండల పరిధిలోని కొత్తపల్లి, తక్కల్లపల్లి, నందివనపర్తి, నజ్దిక్ సింగారం, అయ్యవారిగూడ, యాచారంలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఎమ్మెల్యే పర్యటన కొత్తపల్లిలో ఉదయం 11 గంటలకు ప్రారంభమై యాచారంలో ముగుస్తుందన్నారు. మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరై పర్యటనను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మద్యం దుకాణంలో చోరీ...

### 4 లక్షల 38 వేల అపహరణ






**చేవెళ్ల జూలై 07(ప్రజా జ్యోతి):** మద్యం దుకాణంకు రంధ్రం చేసి 4, 38,000 చోరీ చేసిన సంఘటన చేవెళ్ల పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై శిరీష తెలిపిన వివరాల ప్రకారం.... చేవెళ్ల పట్టణ కేంద్రం ఫారా ఇంజనీరింగ్ కళాశాల ఎదురుగా శ్రీ లక్ష్మి నరసింహ వైన్స్ దుకాణం క్యాషియర్ రాజేందర్ రెడ్డి నిత్యం మద్యం అమ్మిన నగదును రాత్రి యజమాని శ్రీకాంత్ రెడ్డికి ఇచ్చి వెళ్లేవాడు. రాజేందర్ రెడ్డి ఆదివారం వచ్చిన నగదును రాత్రి 10 గంటల సమయంలో క్యాష్ రూ. 3,50,000 నగదును, వన్స్ పక్కనే ఉన్న కూల్ పాయింట్ దుకాణం నగదు రూ. 1.30,000 కలిపి క్యాష్ కౌంటర్ లో పెట్టి దుకాణంకు తాళాలు వేసి యజమానికి సమాచారం ఇచ్చి వెళ్లిపోయాడు. సోమవారం ఉదయం వచ్చి చూడగా క్యాష్ కౌంటర్ లో డబ్బులు కనిపించకపోవడంతో వెంటనే యజమానికి విషయం చెప్పి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు సంఘటన స్థలం చేరుకొని సీసీ కెమెరాలు పరిశీలించారు. రాత్రి రెండు గంటల సమయంలో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు ముఖానికి పూర్తిగా మాస్క్ వేసుకొని వైన్స్ వెనుక భాగంలో గోడకు రంధ్రం చేసుకుని దుకాణంలోకి ప్రవేశించారు. క్యాష్ కౌంటర్ లో ఉన్న మొత్తం నగదును తీసుకొని వెళ్తున్న దృశ్యాలు సేకరించారు. యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చోరీ చేసిన వ్యక్తులను గుర్తించి తమకు న్యాయం చేయాలన్నారు.

# క్యూఐపి ఇష్యూకు పెట్టుబడిదారుల నుండి విశేష స్పందన

SHAKTI
PUMPING LIFE



**సోమాజిగూడ,జులై7(ప్రజాజ్యోతి:** సంస్థాగత పెట్టుబడిదారులకు దాని క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్లేస్‌మెంట్ ఇష్యూ లను ను విజయవంతంగా ముగించినట్లు శక్తి పంప్స్ లిమిటెడ్ ప్రతినిధులు పేర్కొన్నారు. తద్వారా రూ. 292.60 కోట్లు సేకరి ంచా మన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యూఐపి ఇష్యూకు ఇప్పటికే ఉన్న మరియు కొత్త ప్రముఖ సంస్థాగత పెట్టుబడిదారుల నుండి అద్భుతమైన స్పందన లభించింద న్నారు. ఈ విజయవంతమైన నిధుల సేకరణ మా పెట్టుబడి దారులు మా వ్యాపార నమూనా మరియు వృద్ధి వ్యూహంపై కలిగి ఉన్న నమ్మకాన్ని చెబుతుందన్నారు. మా వృద్ధి చొరవలను ముందుకు తీసుకెళ్లడానికి మరియు అన్ని వాటాదా రులకు విలువను పెంచడానికి ఈ నిధులను ఉపయోగించు కోవడానికి మేము ఆసక్తిగా ఉన్నామన్నారు. శక్తి పంప్స్ తన పెట్టుబడ దారుల నిరంతర మద్దతు కోసం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తుందని అన్నారు.

# జీఎంఆర్ ఏరో టెక్నిక్ మరియు అకాసా ఎయిర్ మధ్య మూడు సంవత్సరాల బేస్ మెయింటెనెన్స్ ఒప్పందం




**రాజేంద్రనగర్, జూలై 07 (ప్రజా జ్యోతి)** భారతదేశంలోని ప్రముఖ ఎయిర్‌ఫ్రేమ్ మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ (ఎంఆర్ఓ) సంస్థ అయిన జీఎంఆర్ ఏరో టెక్నిక్, దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన సంస్థ అకాసా ఎయిర్‌తో మూడు సంవత్సరాల బేస్ మెయింటెనెన్స్ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం, అకాసా ఎయిర్‌కు చెందిన బోయింగ్ 737 మ్యాక్స్ విమానాల షెడ్యూల్ బేస్ మెయింటెనెన్స్ చెక్‌లు జీఎంఆర్ యొక్క ఆధునిక ఎంఆర్ఓ సదుపాయాల్లో నిర్వహించబడతాయి. ఈ సదుపాయం హైదరాబాద్‌లోని జీఎంఆర్ ఏరోస్పేస్ అండ్ ఇండస్ట్రియల్ పార్క్‌లో ఉంది.

ఈ భాగస్వామ్యం అకాసా ఎయిర్ తన ఆధునిక, సమర్థవంతమైన విమానాల నిర్వహణ మరియు భద్రతాపరమైన ప్రమాణాలపై ఉన్న కట్టుబాటును చాటిచెప్పుతుంది. అదే సమయంలో, జీఎంఆర్ ఏరో టెక్నిక్ భారతదేశంలోని ప్రధాన విమానయాన సంస్థలకు నమ్మకమైన భాగస్వామిగా నిలవడాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఇది దేశీయ ఎంఆర్ఓ రంగంపై ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఉంచుతున్న విశ్వాసానికి నిదర్శనం. ఈ సందర్భంగా జీఎంఆర్ ఏరో టెక్నిక్ ప్రెసిడెంట్, అకౌంటబుల్ మేనేజర్ అశోక్ గోపినాథ్ మాట్లాడుతూ సి-చెక్ మెయింటెనెన్స్ అవసరాల కోసం అకాసా ఎయిర్‌తో భాగస్వామ్యం ప్రారంభించడం పట్ల మేము ఎంతో గర్వంగా భావిస్తున్నామని అన్నారు. మేము అందించే సాంకేతిక నైపుణ్యం, ఆపరేషనల్ ప్రామాణికత మరియు కస్టమర్ ఫోకస్‌ను గుర్తించి, భవిష్యత్ దృష్టిలో పెట్టుకుని ఎయిర్‌లైన్స్ మాపై నమ్మకం పెడుతున్నాయి. విశ్వసనీయమైన, ఖర్చు పరంగా సమర్థవంతమైన మరియు ఆధునిక మెయింటెనెన్స్ పరిష్కారాలను అందించడం ద్వారా మా భాగస్వాముల సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాము. ఈ ఒప్పందం మా ఎంఆర్ఓ సేవల నాణ్యతను మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.

అకాసా ఎయిర్ సహ-స్థాపకుడు మరియు సీఓఓ బెల్సన్ కౌటిన్హో అన్నారు. అకాసా ఎయిర్‌లో మేము మా విమానాల భద్రత మరియు నమ్మకత్వానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తాము. బేస్ మెయింటెనెన్స్ అవసరాల కోసం జీఎంఆర్ ఏరో టెక్నిక్‌తో భాగస్వామ్యం కొనసాగించడం ద్వారా, మేము అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలను పాటించాలన్న మా నిబద్ధతను కొనసాగిస్తున్నాము. వారి నైపుణ్యం మరియు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు మా విమానాలు నిపుణుల చేతుల్లో ఉన్నాయని మాకు నమ్మకం కలిగిస్తున్నాయి. ఇది భారత్‌లో అభివృద్ధి చెందుతున్న ఎంఆర్ఓ రంగానికి మద్దతుగా కూడా నిలుస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా సమర్థవంతంగా కలిసి పనిచేయాలని అన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

### దండోరా దళపతికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు







**చేవెళ్ల జూలై 07(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని చేవెళ్ల, ఉరెళ్ళ, మల్కాపూర్, కందవాడ, దమరగిద్ద వివిధ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మాదిగల హక్కుల కోసం 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తూ ఎస్సీ వర్గీకరణ తన అంతిమ లక్ష్యం అని గ్రామ గ్రామాన మాదిగలను దండు చేసి వర్గీకరణ సాధించిన దండోరా దళపతి మన్యశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజును ఘనంగా జరిపారు. మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఎస్సీల వర్గీకరణ గురించే కాకుండా సంబంధ కులాలలో ఎవరికి ఏ సమస్య వచ్చినా స్పందించిందని గుర్తు చేశారు. చిన్నపిల్లల గుండా ఆపరేషన్లు, వృద్ధులకు పింఛన్లు పంపు, ఆరోగ్యశ్రీ లాంటి అనేక కార్యక్రమాలకు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాతల శివశంకర్, మండల అధ్యక్షుడు ప్రవీణ్ , సత్తయ్య, పెంటయ్య, శాంతి కుమార్, కొజ్జంకి యాదయ్య, దర్శన్, శ్రీనివాస్, చందు, నరేష్, రాము, మహేందర్, సాయి, బాలు, కందాడ మాణిక్యం, రమేష్, ఎద్దు మూతి బుచ్చయ్య, పొట్ట నరసింహులు, మల్లేష్, దుర్గ ప్రసాద్, ప్రకాష్, అశోక్, సురేష్, దయాకర్, శివప్రసాద్, నవీన్,మల్లికార్జున్, యాదయ్య, పెంటయ్య, యాదయ్య, మల్లేశం, ఎమ్మార్పీఎస్ గ్రామాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన భవన సముదాయాల పట్ల

# నిర్లక్ష్యం తగదు



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 7 (ప్రజాజ్యోతి)** సికింద్రాబాద్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో పాత ప్రభుత్వ గృహ సముదాయాలు శిధిలావస్థకు చేరినప్పటికీ అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సికింద్రాబాద్ శాసనసభ్యులు,మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆయా శిధిల భవనాల్లో నివాసముంటున్న వారి జీవితాలతో చెలగాటమాడితే తీవ్ర చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సిబిఎన్ నగర్ లో దశాబ్దాల క్రితం నిర్మించిన ప్రభుత్వ నివాస సముదాయాలు శిథిలావస్థ స్థితికి చేరి తరచుగా పైకప్పు పెచ్చులుడుతున్నాయని,సోమవారం సైతం ఈ తరహా సంఘటన చోటు చేసుకుంది.దీంతో స్థానిక నివాసులు జరిగిన విషయం ఎమ్మెల్యేకు తెలియజేశారు.ఆయన సంబందిత హౌసింగ్ అధికారులతో ఎమ్మెల్యే సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.సిబిఎన్ నగర్ బస్తీ నేతలు,నివాసులు,అధికారులతో ఆయన మాట్లాడుతు అపాయకరంగా నిలుస్తున్న పాత ఇళ్ళను వెంటనే తొలగించాలని,నూతన ఇంఖ్ళు నిర్మించాలని అధికారులను కోరారు.ప్రజల ప్రాణాల అంశంలో నిర్లక్షంగా వ్యవహరిస్తే తీవ్రంగా స్పందిస్తామని హెచ్చరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ దాసరి హరి చందనతో ఫోన్ ద్వారా సంప్రదించి సమస్యను పరిష్కరించాలని సూచించారు.త్వరలోనే బస్తీని సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## వీరన్న గుట్ట ఆలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను



**ఎల్బీనగర్ జులై 07 ప్రజా జ్యోతి ప్రతినిధి** కొప్పుల నర్సింహ్మా రెడ్డి మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ వీరన్న గుట్ట శిరిడి సాయి నగర్ కాలనీ లో ఉన్న శ్రీ పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులు ముందుగా వస్తున్న బోనాల పండుగ దృశ్య కాలనీ వాసులకు మరయు వివిధ కాలనీ నుండి అధిక సంఖ్యలో వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గుడి ఆవరణ విస్తరణ అభివృద్ధి పనులకు జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి తమవంతు సహాయ సహకారాలు అందించాలని తమ విజ్ఞప్తి మేరకు ఆలయాన్ని ఆలయ ప్రాంతాన్ని పర్యవేక్షించాలని కోరడంతో, వెంటనే కార్పొరేటర్ అక్కడికి వెళ్లి ఆలయ ప్రాంతాన్ని పర్యవేక్షించి, చేస్తున్న అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకొని తన వంతు సహాయంగా ఆలయ అభివృద్ధి నిర్మాణానికి ఉపయోగించే ఐరన్ మెటల్ ను సీకులను ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.అదేవిధంగా ఆలయ కమిటీ నిర్వాహకులు,కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు కార్పొరేటర్ తో పనులు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు.నరసింహ యాదవ్, పాలెం శ్రీను,వనం నరేష్,నాగార్జునపు సంతోష్ కుమార్, కేకేఎల్ గౌడ్,రమేష్ చారి,ఎల్లస్వామి,సర్వేశ్,బాలాజీ నాయుడు,రామకృష్ణ,అంబటి వెంకటేష్, జయతేజ,రాజు, సత్తయ్య,హరి,నందు మరయు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్ పంపిణి



**యాచారం, జులై 07 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ బడుల్లో పేద విద్యార్థులను విద్యలో మరింత బలోపేతం చేసేందుకు ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని నిర్వాహకులు అన్నారు. యునైటెడ్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గడ్డమల్లయ్యగూడలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్ పంపిణి చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ..

విద్యార్థులు తల్లిదండ్రులు, టీచర్లు గర్వించేలా ఉన్నతంగా చదివి ఉత్తమంగా రాణించాలన్నారు. ఇందుకు ఫౌండేషన్ సహకారం ఉంటుందని అన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధిని కాంక్షించి ఫౌండేషన్ పాఠశాలను ఎంచుకొని నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం అభినందనీయమని టీచర్లు అన్నారు. కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు, యునైటెడ్ ఫ్రెండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

## మంచి సమాజం కోసం ముందడుగు

**చంచల్ గూడ జైలు ఎస్పీ శివకుమార్ గౌడ్**




**హైదరాబాద్జులై 7 (ప్రజా జ్యోతి)**మంచి సమాజం కోసం ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని చంచల్ గూడ జైలు ఎస్పీ శివకుమార్ గౌడ్ అన్నారు. సోమవారం జైలు కార్యాలయంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ బృందంతో కలిసి ముందడుగు లోగో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో యువత చెడు మార్గాలకు వెళ్లకుండా, మంచి మార్గం వైపు నడిచేలా యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ముందడుగు విభాగాన్ని ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు. గ్రామస్థాయిలో యువతకు సమాజంపై, హక్కులపై అవగాహన కల్పిస్తూ వారి సమస్యలు వారు పరిష్కరించుకునేలా మన వంతు కృషిచేయాలన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ముందడుగు టీషర్ట్స్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి, మహిళా చైర్మన్ డా. స్రవంతి, మహిళా అధ్యక్షురాలు గీతానంద్, జాతీయకార్యవర్గసభ్యులు కొమటి రమేశ్ బాబు, జి. హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు ఘన సన్మానం



**తిరుమలగిరి జులై 7 (ప్రజా జ్యోతి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యువజన పర్యాటక సాంస్కృతిక సలహా మండలి సలహాదారులుగా నియమితులైన అంతడుపుల నాగరాజు,దరువు ఎల్లన్న,ఏపూరి సోమన్న,పసునూరి రవీందర్,దరువు అంజన్న,పల్లె నర్సింహ లను మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్బంగా సోమవారం ఘనంగా సన్మానించారు.స్థానిక క్లాసిక్ ఫంక్షన్ హాల్ లో ప్రముఖ కళాకారులు మిట్టపల్లి సురేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి కళాకారులు పెద్ద ఎత్తున చేరుకొని పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సాంస్కృతిక సంఘం సలహాదారులుగా నియమితులైన కళాకారులను శాలువా పూలదండలతో ఆయన ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు ఇటిక శ్రీకిషన్ మాదిగ,కళాకారులు అశోక్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.